epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 66 | ఆదివారం | 07.07.2024



### గ్రామీణ నిరుద్యోగులపై

# దృష్టి పెట్టండి

- ప్రతీ నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు
- బడ్జెట్ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్క


2 లో

గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి సచివాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ యువత ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాళ్లను అలా వదిలేస్తే సమాజం ఇబ్బంది పడుతుందన్నారు.

### స్వాతంత్ర సమరయోధుడు

## ఎర్రయ్య మృతి

- దేవరుప్పులలో విషాదం
- తెలంగాణ సాయుధ పోరాటంలో ముందున్న ఎర్రయ్య



2 లో



## డాక్టర్లు అందుబాటులో ఉండాలి

- రోగులకు మెరుగైన సేవలు అందించాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశాలు
- జిల్లా ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు
- రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా..

3 లో



### 'ధరణి' సమస్యలు

## పెండింగ్‌లోనేనా?

2

- ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్న బాధితులు



### గంజాయి అమ్ముతూ

## పట్టుబడ్డారు

2

- వివరాలు వెల్లడించిన సీఐ రఘుపతిరెడ్డి



## యాంటీ రేబిస్ టీకాలు వేయించాలి

3

- జిల్లాలో జూనోసిస్ డే

General News



# గ్రామీణ నిరుద్యోగులపై దృష్టి పెట్టండి

- ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- పంచాయతీరాజ్ శాఖ సమీక్షలో

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్క

**హైదరాబాద్, మన చౌరాస్తా :** గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి సచివాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ యువత ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాళ్లను అలా వదిలేస్తే సమాజం ఇబ్బంది పడుతుందన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం అందుబాటులోకి రావడంతో వేలాది మంది బీటెక్ పూర్తి చేసి, స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారని, ఆర్థికంగా ఉన్న వారు, తోడ్పాటు అందిన వారు మాత్రం విదేశాల్లో స్థిరపడుతున్నారని అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా, మొదట పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎంత మందికి శిక్షణ ఇచ్చారు.. వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు.. వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాదులోని సాఫ్ట్ వేర్ కంపెనీలతో అనుసంధానం చేసుకొని ఉపాధి కల్పించే అంశంపై పెట్టాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉచితంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాబోయే వారం రోజుల్లోనే ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. పోటీ పరీక్షల కోచింగ్ కు నిపుణులైన వారితో ఉచితంగాట శిక్షణ ఇప్పించనున్నట్టు వివరించారు. నాలుగు నెలల్లోనే ఈ నాలెడ్ సెంటర్ల నిర్మాణాలు సైతం పూర్తి చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టారు, రైతులు ఉచితంగా ఆ పూడిక మట్టిని పొలాలకు తరలించుకున్నారు, అయినా అవి పక్కకు పెట్టి గత పది ఏళ్లలో మిషన్ భగీరథ పేరిట రూ.25 వేల కోట్లు ఖర్చు చేయడంపై అధికారులను ఆరా తీశారు. ఆవాస గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలను సంతృప్త స్థాయిలో పూర్తి చేసేందుకు చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈనెల 15వ తేదీ వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. ఆ నివేదికను అందరు ఎమ్మెల్యేలకు అందజేసి ఇంటింటికి నీరు అందుతున్న విషయాన్ని నిర్ధారించుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఆదాయం సాధించి అప్పు చెల్లిస్తామని 30 వేల కోట్లు రుణం తీసుకొచ్చారు, కానీ ఆదాయం సాధించడం, అప్పు చెల్లించడంలో కార్పొరేషన్ పూర్తిగా విఫలమైందని డిప్యూటీ సీఎం అన్నారు. కార్పొరేషన్ విఫలం కావడం మూలంగా ప్రభుత్వమే ఆ అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అసలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని ఎంత శాతం మేరకు వినియోగిస్తున్నారు అనే అంశాన్ని సర్వేలో చేర్చాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామ సభల్లో ఒక ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తనియా, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి హరిత, పంచాయతీరాజ్ శాఖ అధికారులు దివ్య దేవరాజన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

---

# 'ధరణి' సమస్యలు పెండింగేనా?

- 80 శాతం ధరణి ఫైల్స్ రిజెక్ట్
- రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న బాధితులు



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిలో నెలకొన్న పెండింగ్ భూముల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన విషయం విధితమే.. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి టీఎం 33 ఆప్షన్ ఆన్‌లైన్ పేరిట బచ్చన్నపేట మండలంలో 550 పైచిలుకు రికార్డుకు రాని భూములపై దరఖాస్తులు చేసుకున్నారు. ఈ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా దరఖాస్తులను పరిశీలించి మోకాపై రైతు భూమి ఉందా లేదా సంబంధిత ఎమ్మార్వై, సర్వేయర్లతో విచారణ చేడయం జరిగింది. మోకాపై రైతు ఉండే పంట సాగు చేసుకున్న వివరాలను తెలుసుకొని, పక్క రైతుల స్టేట్మెంట్ తీసుకొని, ఎంక్వయిరీ రిపోర్టు రాసి సంబంధిత అధికారులకు తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆన్‌లైన్ చేశారు. తిరిగి సంబంధిత అధికారులు అదే ఆన్‌లైన్‌లో వందకు 20 శాతం కూడా రైతులకు న్యాయం జరగలేదు. కారణం పెద్ద మొత్తంలో రిజెక్ట్ చేయడమే భూమిపై ఉన్నప్పటికీ సాగు చేస్తున్నప్పటికీ పక్క రైతుల స్టేట్మెంట్ ఇచ్చినప్పటికీ ఎందుకు రిజెక్ట్ అవుతున్నాయని రెవెన్యూ కార్యాలయంలో అధికారులను బాధిత రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి విషయంపై రైతులు కార్యాలయం చుట్టూరా చెప్పులు అరిగేలా చెక్కర్లు కొడుతున్నారు. దరఖాస్తుల రిజెక్టుపై సంబంధిత తహసీల్దార్ ను వివరణ కోరగా (ఆర్ఎస్) రికార్డు ప్రకారం ఉన్న భూమి కన్నా ఎక్కువ పెంచలేమని, రికార్డు ప్రకారం అట్టి భూమిలో నమోదుకు ఖాళీ ఉన్నప్పుడే దరఖాసుదారుడి భూమి ఎంట్రీ చేయగలమని, రికార్డుకు ఎక్కువ పెంచి నమోదు చేసే ఆప్షన్ లేదని వెల్లడించారు.

---



# ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగులు

**స్టేషన్‌ఘన్‌పూర్, జ్వాల :** ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగులు హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం కలిశారు. సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు, ప్రభుత్వం అందిస్తున్న రైతు రుణాలు, మహిళలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఇతర సదుపాయాలు సకాలంలో అందించాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు శశికాంత్, వెంకన్న, ఉద్యోగులు ఉన్నారు.

---

# స్వాతంత్ర సమర యోధుడు నీలారపు ఎర్రయ్య మృతి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు నీలారపు ఎర్రయ్య (96) మృతి చెందారు. శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృ హంలో యెర్రయ్య కన్నుమూశారు. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన నీలారపు ఎర్రయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. నైజాం సర్కారు విముక్తి తరువాత ఏర్పాటయిన రాష్ట్రంలో జరిగిన తొలి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ఆ తరువాత మరో రెండు సార్లు సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధికి కృషి చేశారు. అప్పటి కాంగ్రెస్ పార్టీకి చెందిన జనగామ మాజీ ఎమ్మెల్యే కాసాని నారాయణకు స్వయాన బావ అవుతారు. చాల కాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. తరువాతి కాలంలో జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు. ఆయన సతీమణి గత సంవత్సరం మృతి చెందారు. కాగా ఎర్రయ్యకు కూతురు, కుమారుడు ఉన్నారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే పలువురు ప్రముఖులు మృత దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

---



# గంజాయి విక్రయదారుల అరెస్టు

**జనగామ, మన చౌరాస్తా :** గంజాయి అమ్మకాలు చేస్తున్న ఇద్దరిని జనగామలో పోలీసులు అరెస్టు చేశారు. శనివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ రఘుపతిరెడ్డి నిందితుల వివరాలను వెల్లడించారు. జనగామ మండలం వడ్లకొండకు చెందిన గుండె సాయితేజ, జనగామకు చెందిన నంగునూరి ప్రేమ్ లెస్లి అనే యువకులు కళ్లెం కమాన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి విక్రయానికి తెచ్చిన 150 గ్రాముల గంజాయి లభించినట్టు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి శనివారం రిమాండ్ తరలించినట్టు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్సైలు భరత్, తిరుపతి, కానిస్టేబుళ్లు కరుణాకర్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

Local News



# డాక్టర్లు అందుబాటులో ఉండాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశాలు
- జిల్లా ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా ఆస్పత్రిలో డాక్టర్లు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజర్ రిజిస్టర్‌ను పరిశీలించి సిబ్బంది హాజరు తక్కువగా ఉండడంపై కారణాలు తెలుసుకున్నారు. వైద్యులు తప్పక అందుబాటులో ఉండాలని, నాణ్యమైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్లోని ధోబి, కిచెన్ రూంలను సందర్శించి డ్రైనేజీ పరిశీలించారు. అనంతరం ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. రోగులు కూర్చునేందుకు మరిన్ని కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ఆక్సిజన్‌ప్లాంట్‌ను సందర్శించి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. సిటీ స్కాన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ సేవలపై అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు . వాటర్ ప్లాంట్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ అత్యంత అవసరమని, భద్రత మరింత పెంచాలన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, ఇన్‌చార్జి పర్యవేక్షకులు కేశవనాథ్, ఎమర్జెన్సీ నిర్వాహకులు భిక్షపతి, డాక్టర్లు వినయ్ నర్సింగ్, కళాశాల పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

WANTED విలేకరులు కావలెను



www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



## పశువులకు యాంటీ రేబిస్ టీకాలు

**జనగామ, మన చౌరాస్తా :** ప్రపంచ జూనోసిస్ డేను పురస్కరించుకొని జనగామ పశుసంవర్ధక శాఖ అధికారులు పశువులకు యాంటీ రేబిస్ టీకాల వేశారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.ఎల్ మనోహర్ మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులు, మనుషుల నుంచి పశువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారన్నారు. జిల్లా కేంద్రంలోనే కాక మండల స్థాయిలో ప్రజలకు సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. జూనోటిక్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు వివరించారు. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులలో రేబిస్ అనే వ్యాధి భయంకరమైనదని, ఇది కుక్కలు మనుషులను గాని లేదా ఇతర పశువులను గాని కరిచినప్పుడు కుక్కలలో ఉండే లాలాజలం ద్వారా వైరస్ సోకుతుందన్నారు. దీనిని నివారించడం కోసం ప్రతి సంవత్సరం పెంపుడు జంతువులకు ముఖ్యంగా కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ వై.నర్సయ్య, డాక్టర్ శ్రీనాథ్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఆధ్య హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్


**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా:** జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలోని ఆధ్య హాస్పిటల్‌లో 'స్టేజింగ్ లాపరోటమి' అనే అరుదైన ఆపరేషన్ చేశారు. గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న పేషెంట్‌కి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వినోద్ కుమార్ దుస్స టీం ఆధ్వర్యంలో 'స్టేజింగ్ లాపరోటమి' ఆపరేషన్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, రమేష్ థియేటర్ అసిస్టంట్ , హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అజయ్ కుమార్, డాక్టరు శ్రీవాణి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు రజకుల ఆహ్వానం

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన రజక సంఘం నాయకులు మాజీ డిప్యూటీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం కలిశారు. నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఈ నెల 11న ఆవిష్కరించేందుకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పొన్న శ్రీనివాస్, పొన్న భిక్షపతి, పొన్న రమేష్, పొన్న రవి, పొన్న సత్యనారాయణ, పొన్న మధు ఉన్నారు.






# తెలుగు ఓటీటీలోకి 'ధూమం'

**మన చౌరాస్తా, సినిమా :** మలయాళ స్టార్ హీరో ఫాహద్ ఫాజిల్ ప్రధాన పాత్ర పోషించిన సినిమా ధూమం. పవన్ కుమార్ తెరకెక్కించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ మూవీలో అపర్ణ బాలమురళి, రోషన్ మాథ్యూ, పార్వతి నాయర్, దేవ్ మోహన్ కీలక పాత్రల్లో నటించారు. కేజీఎఫ్, సలార్ వంటి సూపర్ హిట్ సినిమాలను నిర్మించిన హోంబాలే ఫిల్మ్స్ సంస్థ ఈ సినిమాను రూపొందించింది. గతేడాది జూన్‌లో రిలీజైన ధూమం మూవీ యావరేజ్‌గా నిలిచింది. అంచనాలు అందుకోలేక మోస్తరు వసూళ్లతో సరిపెట్టుకుంది. దీంతో ధూమం మూవీ కేవలం మలయాళం వరకే పరిమితమైంది. తెలుగులో రిలీజ్ చేయలేకపోయారు మేకర్స్. అయితే, ఇప్పుడు సుమారు ఏడాది తర్వాత ధూమం సినిమా తెలుగులో ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయింది. ఈ మేరకు స్ట్రీమింగ్ డేట్ కూడా ఫిక్స్ అయింది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ 'ఆహా'లో ధూమం సినిమా రానుంది. జులై 11న ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీని స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు ఆహా సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. 'ఎంతో గ్రిప్పింగ్‌గా ఉండే ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మిమ్మల్ని ఊహించని రైడ్‌లోకి తీసుకెళుతుంది. జూలై 11న ధూమం మూవీ ఆహాలో ప్రీమియర్ కానుంది' అని ఆహా పోస్ట్ చేసింది. అలాగే సినిమాకు సంబంధించిన కొత్త పోస్టర్ కూడా రిలీజ్ చేసింది.